క్లుప్తంగా

వాజేడు తహసీల్దార్‌గా శ్రీనివాస్



వాజేడు: వాజేడు తహసీల్దార్‌గా ఎస్ శ్రీనివాస్ శుక్రవారం బాధ్యతలను చేపట్టారు. ఇక్కడ తహసీల్దార్‌గా పని చేసిన సయ్యద్ సర్వర్ కన్నాయిగూడెం బదిలీ కాగా భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్‌లో సూపరింటెండెంట్‌గా పని చేస్తున్న శ్రీనివాస్ ఇక్కడి వచ్చారు.

తహసీల్దార్‌గా రవీందర్



ఎస్ఎస్‌తాడ్వాయి: తాడ్వాయి మండల తహసీల్దార్‌గా తోట రవీందర్ శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ తహసీల్దార్‌గా పని చేసిన శ్రీనివాస్‌ను వరంగల్‌కు బదిలీ చేశారు. ఆయన స్థానంలో జగిత్యాల జిల్లాలోని మల్లాపూర్ మండల తహసీల్దార్‌గా పని చేసిన తోట రవీందర్‌ను తాడ్వాయికి బదిలీ చేశారు. బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ రవీందర్‌ను సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

వాలీబాల్ టోర్నమెంట్

వాజేడు: జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని పష్కరించుకొని మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో ఈ నెల 7, 8, 9న మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ఆదివాసీ గిరిజన సంఘం కృష్ణాపురం కమిటీ సభ్యులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంట్రీ ఫీజు రూ.600 ఉంటుందని 5లోపు టీంల పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ



వాజేడు: మండల పరిధిలోని కాలేజీలు, పాఠశాలల్లో శుక్రవారం వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మహేందర్ మాట్లాడుతూ.. విద్యార్థులు కళ్ల కలక వస్తే జాగ్రత్తగా పాటించాలన్నారు.

పునరావాస కేంద్రం పరిశీలన

ఏటూరునాగారం: కొండాయి, దొడ్ల, మల్యాల గ్రామాల ప్రజలు సర్వం కోల్పోయి ఏటూరునాగారంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో ఉన్న వరద బాధితులను శుక్రవారం సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు దుర్గం నగేష్, ఇతర నాయకులు సందర్శించారు. అనంతరం గుండెపోటుతో మృతిచెందిన కోగిల బాబు కుటుంబాన్ని కూడా పరామర్శించారు. సమతా సైనిక దళ్ పెద్దపల్లి జిల్లా నాయకుడు దుర్గం విశ్వనాథ్, జిల్లా నాయకులు కుమ్మరి రాంబాబు, కొండగుర్ల రాజేష్‌తి జనగాం కేశవ్, జనగాం చెన్నష్, వాసంపెల్లి గణేష్ పాల్గొన్నారు.

సేల్స్‌మన్ లక్ష్మీకాంత మృతి



ఆర్థిక సాయం అందిస్తున్న హరిలాల్

ఎస్ఎస్‌తాడ్వాయి: మండల కేంద్రంలోని తాడ్వాయికి చెందిన జీసీసీ సేల్స్‌మన్ బంగారు లక్ష్మీకాంత(35) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందింది. పెద్దపల్లి జిల్లా పలిమెల మండలంలోని ముకునూరు గ్రామంలో జీసీసీ సేల్స్‌మన్‌గా లక్ష్మీకాంత పని చేస్తుంది. అస్వస్థతకు గురి కావడంతో వైద్య చికిత్స కోసం తాడ్వాయి పీహెచ్‌సీకి తరలించగా మృతి చెందింది. మృతురాలి కుటుంబాన్ని మహదేవ్‌పూర్ బ్రాంచి మేనేజర్ హరిలాల్, సొసైటీ సిబ్బంది పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. తెలంగాణ జీసీసీ యూనియన్ ప్రెసిడెంట్ యాకయ్య, రాంబాబులు మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5వేలు ఆర్థిక సాయం అందజేశారు.

వ్యక్తి మృతిపై కేసు

వెంకటాపురం(కె): మండల పరిధి సున్నంబట్టి గ్రామానికి చెందిన ఆలం లక్ష్మయ్య(50) మృతిపై కేసు నమోదు చేసినట్లు వెంకటాపురం(కె) ఎస్సై అశోక్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి.. సున్నంబట్టి గ్రామానికి చెందిన లక్ష్మయ్య, గట్టు నర్సింహరావులు ఈనెల 2న చేపలు పట్టడానికి గోదావరికి వెళ్లారు. చేపలు పడుతున్న క్రమంలో లక్ష్మయ్య నీటిలో మునిగిపోతుండగా నర్సింహరావు ప్రమాదం నుంచి కాపాడాడు. వెంటనే భార్య లక్ష్మికి సమాచారం ఇచ్చి ఇద్దరు కలిసి ఇంటికి చేర్చారు. మూడో తేదీన లక్ష్మయ్య నీరసంగా ఉండడంతో వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలకు తెసుకెళ్లగా వైద్యం పొందుతూ సాయంత్రం లక్ష్మయ్య మృతి చెందాడు. అతడి మృతిపై భార్య లక్ష్మి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపాడు.

నిత్యావసర సరుకుల పంపిణీ



ఎస్ఎస్ తాడ్వాయి: సరుకులు పంపిణీ చేస్తున్న పూర్వ విద్యార్థులు

ఎస్ఎస్‌తాడ్వాయి: మండలంలోని ఎల్బాక, పడిగాపూర్ గ్రామాల్లోని వరద బాధిత పూర్వ విద్యార్థులు శుక్రవారం నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. గోవిందరావుపేట జెడ్పీ పాఠశాలలో చదువుకున్న 1996–97 పదోవతరగతి బ్యాంచ్‌కు పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో వంద మంది బాధిత కుటుంబాలకు సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ వరద బాధితులకు తోచిన సాయం అందించి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బొప్ప సమ్మయ్య, ఆకుల సమ్మయ్య, గోపి, యొదుకొండలు, కుమార్, శ్రీధర్, సుజాత, సంధ్యా, సతీష్, సంపూర్ణ, పోశెట్టి పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

మండలంలోని నార్లాపూర్, కాల్వపల్లి గ్రామాల్లోని వరద బాధిత కుటుంబాలకు ప్రజా సేవకుడు భూక్యా దేవ్‌సింగ్ శుక్రవారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని 175 మంది బాధిత కుటుంబాలకు దుప్పట్లను పంపిణీ చేశామన్నారు. జలదిగ్బంధంలో చిక్కుకుని సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు రూ.లక్ష, పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్ల కుటుంబాలకు రూ.50 వేలు పరిహారం చెల్లించాలన్నారు. ప్రతి కుటుంబానికి తక్షణ సాయం రూ.20వేలు అందించాలన్నారు. వరద ముంపు గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య చర్యలు తీసుకోవాలని, ఈగల, దోమల నివారణకు మందు స్ప్రే చేయాలన్నారు.



ఎస్ఎస్ తాడ్వాయి: దుప్పట్లు అందజేస్తున్న దేవ్‌సింగ్



ములుగు రూరల్: సరుకులు అందిస్తున్న నాయకులు

ములుగు రూరల్: వర్షాల కారణంగా వరదలతో ఇబ్బందులు పడుతున్నా గోవిందరావుపేట మండలం నేతాజీనగర్ కాలనీ వాసులకు చేయూతనందించారు. ఈ మేరకు శుక్రవారం బాధిత కుటుంబాలకు దాతల సహకారంతో నిత్యావసర సరుకుల అందించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు వెంకటకృష్ణ మాట్లాడుతూ.. వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. వరద కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సీతారాంనాయక్, ఎల్లారెడ్డి, లింగారెడ్డి, కృష్ణ, శ్రీను, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రాళ్లవాగు బ్రిడ్జి మరమ్మతులు చేపట్టాలి



దెబ్బతిన్న బ్రిడ్జిని పరిశీలిస్తున్న నాయకులు

ములుగు రూరల్: ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా మండలంలోని బండారుపల్లి శివారులోని రాళ్లవాగు బ్రిడ్జి ధ్వంసమైంది. శుక్రవారం బీజేపీ మండల అధ్యక్షుడు ఇమ్మడి రాకేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో వరదలకు కొట్టుకుపోయిన రోడ్లు, పంట పొలాలను పరిశీలించారు. ఈసందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. జిల్లా కేంద్రం నుంచి భూపాలపల్లికి వెళ్లే దారిలో బ్రిడ్జి వరదలకు ధ్వంసమై రోజులు గడుస్తున్నా.. అధికారులు పట్టించుకోవట్లేదన్నారు. ఆర్టీసీ బస్సులు నడవక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అధికారులు స్పందించి వెంటనే బ్రిడ్జి మరమ్మతు పనులు చేపట్టాలన్నారు. సిరికొండ బలరాం, భూక్యా జవహర్, రవిరెడ్డి, ప్రమోద్‌రెడ్డి, కొత్త సురేందర్, తదితరులు ఉన్నారు.

అప్రమత్తంగా ఉండాలి



ములుగు: శాంతి భద్రతల విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ గాష్ ఆలం అన్నారు. మంగపేట ఎస్సైగా బాధ్యతలు తీసుకున్న రవికుమార్ శుక్రవారం ఎస్పీ కార్యాలయంలో ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందించారు. జిల్లా పోలీస్ మోటారు ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ (ఆపరేషన్స్) రిజర్వుడ్ ఇన్‌స్పెక్టర్ సంతోశ్‌కుమార్ ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని ఎస్పీ అన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బుచ్చయ్య, నాయకులు

కన్నాయిగూడెం: మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈకార్యక్రమానికి రైతు బంధు సంఘం జిల్లా అధ్యక్షుడు పల్లా బుచ్చయ్య హాజరై మాట్లాడుతూ ఇచ్చిన హామీ మేరకు రూ.లక్ష వరకు రుణమాఫీ చేసిన సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతి అన్నారు. రుణమాఫీతో రైతులు ఆనందంలో ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల యూత్, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ నరెడ్ల అశోక్, మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, చిట్టెం శ్రీనువాస్, రాంబాబు, చిన్నికృష్ణ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



నగదు అందజేస్తున్న రైతులు

ములుగు రూరల్: విద్యుత్ మరమ్మతు పనులు చేపడుతూ విద్యుత్ షాక్‌లో మృతి చెందిన నల్లాల కృష్ణ కుటుంబానికి మండలంలోని మల్లంపల్లి పంచాయతీ పరిధి కుమ్మరిపల్లి గ్రామానికి చెందిన రైతులు చేయూతనందించారు. ఈ మేరకు కృష్ణ కుటుంబ సభ్యులకు రూ.20 వేలు ఆర్థిక సాయం అందించారు. కృష్ణ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు.

కన్నాయిగూడెంలో..

కన్నాయిగూడెం: ఇటీవల మృతి చెందిన ఎర్రయ్య కుటుంబానికి సర్పంచ్ కావిరి పద్మ గ్రామస్తులతో కలిసి పరామర్శించారు. మండల పరిధిలోని బుట్టాయిగూడేనికి చెందిన కావిరి ఎర్రయ్య మృతి చెందగా సర్పంచ్ పద్మ దశదిశకర్మకు హాజరై వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి బియ్యం, వంట సరుకులను అందించారు. వారి కుటుంబానికి బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ఆమె వెంట చిన్నికృష్ణ, బాబు, నర్సింహారావు, దుర్గరావు, నాగమల్లయ్య, బక్కయ్య,సత్యం, కావిరి శంకరయ్య ఉన్నారు.

పౌరహక్కుల పరిరక్షణకు కృషి



అవగాహన కల్పిస్తున్న ఎస్సై తాజుద్దీన్

వెంకటాపురం(ఎం): పౌరహక్కుల పరిరక్షణకు అందరూ కృషి చేయాలని ఎస్సై తాజుద్దీన్ అన్నారు. శుక్రవారం సివిల్ రైట్స్ డే కార్యక్రమంలో భాగంగా మండలంలోని లక్ష్మీదేవిపేట, బుర్గుపేట గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సమాజంలో అందరూ సమానమేనని అన్నారు. అంటరానితనం నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.

కొత్త వ్యక్తులు వస్తే సమాచారం ఇవ్వండి



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్సై రమేష్

వాజేడు: గ్రామంలోకి కొత్త వ్యక్తులు వస్తే తప్పనిసరిగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని పేరూరు ఎస్సై గొర్ల రమేష్ అన్నారు. మండల పరిధిలోని మొరుమూరు గ్రామంలో శుక్రవారం సివిల్, సీఆర్‌పీఎఫ్ పోలీసులతో కలిసి కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై గ్రామస్తులతో మాట్లాడుతూ.. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, మావోయిస్టులకు సహకరించవద్దన్నారు.

‘ఏఎన్‌ఎంల అరెస్ట్ హేయమైన చర్య’

భూపాలపల్లి అర్బన్: సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఛలో హైదరాబాద్‌కు వెళ్తున్న సెకండ్ ఏఎన్‌ఎంలను పోలీసులు అరెస్టులు చేయడం హేయమైన చర్య అని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతరాజు ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. శాంతియుతంగా చేస్తున్న అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్తుంటే అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్ తరలించటం సరికాదన్నారు.

దాతల సహకారం మరువలేనిది



శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న సర్పంచ్ అహ్మద్‌పాషా

ములుగు రూరల్: మండలంలోని కాశిందేవిపేటలో చేపడుతున్న రామాలయ నిర్మాణంలో దాతల సహకారం మరువ లేనిదని కాశిందేవిపేట సర్పంచ్ అహ్మద్‌పాషా అన్నారు. శుక్రవారం ఆలయ నిర్మాణానికి 100 బస్తాల సిమెంట్ అందించిన పనికిల శ్రీనివాస్‌ను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఆలయ నిర్మాణానికి దాతలు ముందు వచ్చి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కార్మికుల సమ్మె

మొగుళ్లపల్లి: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేస్తున్న సమ్మె శుక్రవారం 30వ రోజుకు చేరుకుంది. సాష్టంగా నమస్కారం చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు బైరగోని కుమారస్వామి మాట్లాడుతూ.. ప్రభుత్వం స్పందించి గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న సిబ్బందిని పర్మనెంట్ చేయాలన్నారు.

నేషనల్ బేస్‌బాల్ టీంకు ఎంపికవ్వడం గర్వకారణం



విద్యార్థులను సన్మానిస్తున్న కరస్పాండెంట్

ములుగు : జిల్లాలోని సన్‌రైజర్స్ హైస్కూల్ విద్యార్థులు నేషనల్ బేస్ బాల్ టీంకు ఎంపికవ్వడం గర్వకారణమని కరస్పాండెంట్ పెట్టం రాజు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మా పాఠశాలకు చెందిన జాటోత్ అజయ్, బక్క జశ్వంత్‌లు మధ్యప్రదేశ్‌లో జరిగే పోటీలకు తెలంగాణ జట్టు తరఫున ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన వారిని కరస్పాండెంట్‌తో పాటు శ్రీను, బేస్‌బాల్ జిల్లా సెక్రటరీ రమేశ్, ట్రెజరర్ కార్తీక్, అధ్యక్షుడు రాజేందర్‌లు విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. కార్య క్రమంలో జనార్దన్, సురేష్, రాజు పాల్గొన్నారు.

తల్లి పాలు బిడ్డకు ఆరోగ్యం



వెంకటాపురం(కె): సీమంతం నిర్వహిస్తున్న సీడీపీఓ శిరీష



మంగపేట: మాట్లాడుతున్న వైద్యాధికారిని

వెంకటాపురం(కె): తల్లి పాలు బిడ్డకు ఆరోగ్యకరమని స్థానిక సీడీపీఓ శిరీష అన్నారు. మండల పరిధిలోని చర్పిపేటలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం జెడ్పీటీసీ పాయం రమణతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలన్నారు. తల్లి పాలను తాగిన పిల్లలు చురుకుగా ఉండడంతో పాటు తల్లికి బిడ్డకు అనుబంధం పెరుగుతుందన్నారు. అనంతరం సామూహిక సీమంతాలను నిర్వహించారు. తల్లిపాల వారోత్సవాలపై ర్యాలీ చేశారు.

మంగపేట: తల్లి పాలతో పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని చుంచుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి యమున అన్నారు. మండలంలోని మల్లూరు అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని శుక్రవారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన గర్భిణీలు, బాలింతకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. పిల్లలకు ముర్రు పాలు పట్టించడం వలన కలిగే లాభాలను వివరించారు. అప్పుడే పుట్టిన పిల్లలకు ముర్రుపాటు పట్టించడం వలన అందులోని రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌ఎన్ శైలజ, హెచ్‌వి ముత్తమ్మ, ఏఎన్ఎం సీత, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

కాల్వల గండ్లను పూడ్చివేయాలి



వెంకటాపురం(ఎం): కాల్వను పరిశీలిస్తున్న ఎంపీపీ



ములుగు రూరల్: వినతిపత్రం ఇస్తున్న నాయకులు

వెంకటాపురం(ఎం): ఇటీవల కురిసిన భారీవర్షాలతో రామప్ప సరస్సుకు చెందిన ఉపకాల్వలకు గండ్లు పడ్డాయని వెంటనే వాటిని పూడ్చివేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ఎంపీపీ బుర్ర రజిత పేర్కొన్నారు. శుక్రవారం సరస్సు కాల్వలను ఆమె పరిశీలించారు. ఒగరు కాలువ, సోమి కాలువ, నల్ల కాలువ, కొత్తకాల్వలకు చాలా చోట్ల గండ్లు పడ్డాయన్నారు. ఇరిగేషన్ అధికారులు స్పందించి గండ్లు పూడ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆమె వెంట బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మల్క రమేష్, నాయకులు మాడుగుల రమేష్, మునిగంటి నరేంద్రచారి, అనిల్‌కుమార్, భిక్షపతితో పాటు తదితరులు ఉన్నారు.

గండ్లను పూడ్చాలని వినతి

ములుగు రూరల్: వర్షాల కారణంగా లక్నవరం చెరువు కాల్వల పడిన గండ్లను ప్రభుత్వం వెంటనే పూడ్చాలని రైతు సంఘం రాష్ట్ర నాయకుడు తుమ్మల వెంకట్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం గోవిందరావుపేట తహసీల్దార్ అల్లం రాజ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. కాలువలకు పడిన గండ్ల కారణంగా పంట పొలాలకు నీర అందక పోవడంతో వ్యవసాయ సాగు ఇబ్బందిగా మారుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామస్వామి, నర్సయ్య, సత్తిరెడ్డి, మురళి, వెంకన్న, మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల ముందస్తు అరెస్ట్



పంచాయతీ కార్మికులను అరెస్ట్ చేసిన పోలీసులు

వెంకటాపురం(కె): గ్రామ పంచాయతీ కార్మికులను స్థానిక పోలీసులు శుక్రవారం ముందస్తు అరెస్ట్ చేశారు. రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా శుక్రవారం మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఇంటిముట్టడిలో భాగంగా చలో పాలకుర్తికి వెళ్లే సమయంలో ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇందులో సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేంద్ర, మండల కార్యదర్శి నర్సింహచారి ఉన్నారు.

ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి



వెంకటాపురం(కె): వైద్య పరీక్షలు చేస్తున్న జ్యోతి



ఏటూరునాగారంలో..

ఏటూరునాగారం: విద్యార్థినులు ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని రొయ్యూర్ పీహెచ్‌సీ వైద్యురాలు సుమలత అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆకులవారిఘణపురం ఆశ్రమ పాఠశాలలో, పునరావాస కేంద్రాల్లో వైద్య శిబిరాన్ని నిర్వహించి పలువురికి వైద్య పరీక్షలు చేశారు. ప్రస్తుతం కండ్లకలకలు వస్తున్నాయని అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆహారం, తాగునీరు, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ రేవతి, సీహెచ్‌ఓ శారద, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

వెంకటాపురం(కె): సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారిని అజ్మీర జ్యోతి అన్నారు. మండల పరిధిలోని సుడిబాకలో శుక్రవారం డీఎంహెచ్ఓ అప్పయ్య ఆదేశాల మేరకు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో 106 మంది రోగులను పరిక్షించి మందులను అందించారు. అనంతరం ఇంటిట సర్వే నిర్వహించి జ్వరం, కళ్ల కలకలతో బాధపడుతున్న వారికి మందులను అందించారు.

ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు

కాటారం: ఆయిల్‌పామ్ సాగు ద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చని ఎంపీడీఓ శంకర్‌నాయక్ సూచించారు. కాటారం మండలం మద్దులపల్లిలో గిరివికాస్ పథకం ద్వారా బోర్లు వేసుకున్న లబ్ధిదారులకు ఆయిల్‌ఫామ్ సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ కోతులు, అడవి పందుల భారి నుంచి తప్పించుకోవడానికి ప్రత్యామ్నాయ పంటగా ఆయిల్‌పామ్ ఎంతో ప్రయోజనకరం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గిరి రామకృష్ణ, ఏపీఓ వెంకన్న, ఇన్‌చార్జ్ సర్పంచ్ గుండపు రమేశ్, పంచాయతీ కార్యదర్శి కరుణాకర్ ఉన్నారు.